www.prajasakti.com
ప్రజాశక్తి

ఆర్‌టిసి జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-కడప అర్బన్

ఆర్‌టిసిలో పనిచేస్తున్న క్రీడాకారులకు స్పోర్ట్స్ మీట్ 2024 జోనల్ స్థాయి ఎంపికలను ఇడి జి.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. శనివారం స్పోర్ట్స్ స్కూల్లో ఎంపికలను నిర్వహించారు. వివిధ క్రీడలకు సంబంధించిన పోటీలలో ఆర్టీసీ క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్ఎం గోపాల్‌రెడ్డి, ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో ఆర్‌టిసి ఇడి, ఆర్ఎం

గండికోట నిర్వాసితుల పరిహారం సంగతేమిటో?

- రూ.454 కోట్ల చెల్లింపులకు నిరీక్షణ
- అధికార పార్టీ ప్రజాప్రతినిధులు దృష్టి సారించేనా?
- గండికోట నిర్వాసితుల ఎదురుచూపు

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

టిడిపి అధికారంలోకి వస్తే గండికోట నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లిస్తాం. ఇదీ 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి అధ్యక్షుని హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనల సందర్భంగా అన్న మాటలివి. చంద్రబాబు ఇచ్చిన హామీలను ఆసరా చేసుకుని టిడిపి అభ్యర్థి భూపేష్‌రెడ్డి ఏకంగా పాదయాత్ర చేసిన సంగతి తెలిసిందే. టిడిపి ఆశించిన మేరకు కూటమి అభ్యర్థులుగా పార్లమెంట్ తరుపున భూపేష్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి బరిలో నిలిచి ఎమ్మెల్యేగా గెలవడం, ఎంపీగా గెలుపు సమీపానికి రావడం ఆశ్చర్యపరిచింది. గండికోట నిర్వాసితుల పరిహారం చెల్లింపుల విషయంలో నిర్వాసితుల్లో ఆసక్తి నెలకొంది.

గండికోట రిజర్వాయర్ రాయలసీమకే కలికితురాయి. ప్రాధాన్యత కలిగిన రిజర్వాయర్ నిర్మాణానికి సర్వం త్యాగం చేసిన త్యాగధనులు నిర్వాసితులు. నిర్వాసితులను నిర్లక్ష్యం చేయడం పాలకులకు పరిపాటిగా మారింది. 2018 ఆగస్టులో టిడిపి సర్కారు గండికోట నిర్వాసితులకు రూ.6.75 లక్షల చొప్పున పరిహారం చెల్లింపులు చేసింది. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష నాయకుని హోదాలో జగన్ తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే గండికోట నిర్వాసితులకు అదనంగా రూ.3.25 లక్షలను కలిపి రూ.10 లక్షల వరకు చెల్లింపులు చేస్తామని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆయన ఇచ్చిన హామీ మేరకు గత ఐదేళ్లుగా సుమారు 999 పిడిఎఫ్‌లకు రూ.454 కోట్లు చెల్లింపులు ఆచరణ దిశగా అడుగులు పడలేదు. జమ్మలమడుగు నియోజకవర్గంలోని కొండాపురం, ముద్దనూరు మండలాల పరిధిలోని 22 గ్రామాలు ముంపు పరిధిలోనికి వచ్చిన సంగతి తెలిసిందే. వీటి పరిధిలో 17,809 నిర్వాసిత కుటుంబాలు ఉన్నాయి. ప్రతి నిర్వాసిత కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున రూ.1800 కోట్లు పరిహారం చెల్లించాల్సి ఉంది. 16,800 పిడిఎఫ్‌లకు రూ.10 లక్షల చొప్పున రూ.1346 కోట్లు పరిహారం చెల్లించినట్లు సమాచారం. మిగిలిన 999 పిడిఎఫ్‌లకు రూ.454 కోట్ల చెల్లింపులకు దశాబ్దాల తరబడి నిర్వాసితులు

గండికోట రిజర్వాయర్

ఎదురు చూడాల్సిన దుస్థితి దాపురించింది. ఇందులో ఫేజ్-1 కింద అప్పటి సిఎం హామీ కింద రూ.295 కోట్లు, మిస్సింగ్ పిడిఎఫ్‌లకు రూ.46 కోట్లు, ఫేజ్-2 కింద కొండాపురం గ్రామానికి రూ.53 కోట్లు, ఫేజ్-3 కింద రూ.999 పిడిఎఫ్‌లకు రూ.56 కోట్లు చొప్పున రూ.454 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉంది. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారం సందర్భంగా వైఎస్ జగన్ గండికోట నిర్వాసితులకు రూ.6.75 లక్షలకు అదనంగా 3.25 లక్షల చెల్లిస్తామని హామీ నిచ్చారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం ఇచ్చిన హామీని అరకొర చెల్లింపులు చేసి మిగిలిన నిర్వాసితులను విస్మరించారు. గండికోట నిర్వాసితులకు రూ.110 కోట్లతో 18 కాలనీలకు రూపకల్పన చేశారు. రూ.100 కోట్లతో 11 నిర్వాసిత కాలనీలను పూర్తి చేశారు. రూ.35 కోట్లు బిల్లుల్ని అప్‌లోడ్ చేశారు. మరో రూ.25 కోట్ల మేర పనులు చేపట్టాల్సి ఉంది. మొత్తం 18 నిర్వాసిత కాలనీల్లో ఎనిమిది కాలనీలు వివిధ నిర్మాణ దశలో ఉన్నాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీ తరుపున పోటీ చేసి గెలుపొందిన కూటమి ఎమ్మెల్యేలపై గండికోట నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యటనల సందర్భంగా, ఇటీవలి సార్వత్రిక ఎన్నికల సందర్భంగా టిడిపి పార్లమెంట్ అభ్యర్థిగా పాదయాత్ర సాగించిన సి.భూపేష్‌రెడ్డిపై గండికోట నిర్వాసితుల పరిహారం చెల్లింపులపై ఇచ్చిన హామీలను అమలు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు.

జిపిఎస్ గెజిట్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

- రాజ పత్రాల దహనంలో యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

ఉద్యోగులు, ఉపాధ్యాయులు వ్యతిరేకించిన గ్యారెంటీడ్ పెన్షన్ స్కీం గతేడాది అక్టోబర్ 20 నుండి అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం సరైనది కాదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఎదుట గెజిట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ను రద్దు చేయాలని ఉద్యోగులు పెద్దఎత్తున పోరాటాలు చేశారని, ఉద్యోగుల పోరాటాలు అణచివేస్తూ గత ప్రభుత్వం గ్యారెంటీడ్ పెన్షన్‌ను వర్తింపచేస్తూ 54 జిఒ అమలు చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన పెన్షన్ స్కీంను వర్తింపచేస్తామని కూటమి ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చి ఈ రోజు గెజిట్‌లో గ్యారెంటీడ్ పెన్షన్ నోటిఫికేషన్ ఇవ్వడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించాలని కోరారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఈ ప్రభుత్వం పాత తేదీలతో అమలు చేసేందుకు రాజపత్రం విడుదల చేసిందంటే వైసిపి ప్రభుత్వ వారత్వాన్ని పుణికి పుచ్చుకో వాలనుకుంటుందా అని ప్రశ్నించారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలను ప్రభుత్వం విస్మరించడం తగదన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఏజాస్ అహ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, నాయకులు బత్తుల చంద్రశేఖర్, ఎడి దేవదత్తం, మాలే బాబు, చెన్నయ్య, శివ శంకర్ రెడ్డి, అబ్దుల్ గని, ఎం.వి.ఎస్.రాజు, మజ్జారి చెన్నకేశవులు, ప్రొద్దుటూరు బాబు, శ్రీనివాసుల రెడ్డి, జి.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. **బద్వేలు :** 2017 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57ను తక్షణమే అమలుచేసి 2003 డిఎస్‌సి ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానం వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ అన్నారు. ప్రభుత్వ చర్యను వ్యతిరేకిస్తూ స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట గెజిట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను అమలు చేయాలని చూస్తే పోరాటాలకు సన్నద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్‌రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.శివప్రసాద్ బద్వేల్ మండల ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్, గోపవరం మండల ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు, అట్లూరు మండల అధ్యక్షుడు సి.కంచిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.చెన్నయ్య,

కడప : కలెక్టరేట్ ఎదుట రాజ పత్రాలు దహనం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఎస్.మస్తాన్‌వలి, ఎస్.ఎం.డి.గౌస్, వై.రామ్మోహన్, ఎం.గురయ్య, కె.ఈశ్వరయ్య పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** కూటమి ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తూ గెజిట్ విడుదల చేయడం దారుణమని యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వి.మురళీకృష్ణ తెలిపారు. స్థానిక యుటిఎఫ్ ఆఫీసు వద్ద ప్రభుత్వ చర్యను వ్యతిరేకిస్తూ నాయకులు గెజిట్ పత్రాలను దహనం చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రవిశంకర్, వెంకటసుబ్బయ్య, ఓబులేసు, మల్లికార్జున, మురళీమోహన్‌రెడ్డి, పవన్ కుమార్, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. **వేంపల్లె :** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు గత ఏడాది అక్టోబర్ 20వ తేదీ నుండి జిపిఎస్ పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తూ ప్రభుత్వం విడుదల చేసిన రాజ పత్రాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరు శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో జిపిఎస్ అమలు పరుస్తూ ప్రభుత్వం జారీ చేసిన రాజపత్రాలను యుటిఎఫ్ ఆధ్వర్యంలో మంటల్లో వేశారు. కార్యక్రమంలో సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి.సుదర్శన్ సిపిఎస్ ఉపాధ్యాయులు ఓబుల్‌రెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, రామ్మోహన్ పాల్గొన్నారు.

గెజిట్‌ను వెనక్కి తీసుకోవాలి : ఎస్‌టియు

కడప అర్బన్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షన్ విధానం జిపిఎస్‌ను అమలు చేస్తూ వెలువరించిన గెజిట్‌ను రద్దు చేయాలని ఎస్‌టియు కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ బాష, సంగమేశ్వరరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సమక్షంలో ఉద్యోగ, ఉపాధ్యాయులతో చర్చించి పాత పెన్షన్ విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు.

బద్వేలు : ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

జమ్మలమడుగు : గెజిట్ పత్రాలను దహనం చేస్తున్న నాయకులు

ఎస్‌పిలు బదిలీ

కడప ఎస్‌పిగా హర్షవర్ధన్ రాజు
అన్నమయ్య ఎస్‌పిగా విద్యాసాగర్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప, అన్నమయ్య జిల్లాల ఎస్‌పిలు బదిలీ అయ్యారు. ఈమేరకు ప్రభుత్వం శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. కడప జిల్లా ఎస్‌పిగా హర్షవర్ధన్‌రాజు, అన్నమయ్య జిల్లా ఎస్‌పిగా విద్యాసాగర్ నాయుడులను నియమించింది. ప్రస్తుతం కడపలో పనిచేస్తున్న ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్‌ను జనరల్ డైరెక్టర్ ఆఫ్ పోలీస్‌కు రిపోర్టు చేయాలని ఉత్త ర్వుల్లో పేర్కొంది. ఈయన 2023 నవంబర్ నుంచి సుమారు 11 నెలలుగా ఎస్‌పిగా సమర్థవంతంగా విధులు నిర్వహించారు. ఇటీవలి సార్వత్రిక ఎన్నికలను సైతం ప్రశాంతంగా నిర్వహించడంలో సఫలీకృతులు కావడం తెలిసిందే. ఈయన స్థానంలో తిరుపతి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న హర్షవర్ధన్‌రాజును నియమించింది.

హర్షవర్ధన్‌రాజు

విద్యా సాగర్ నాయుడు

ఈయన గతంలో అన్నమయ్య జిల్లా ఎస్‌పిగానూ విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి జిల్లాయైన అన్నమయ్య జిల్లాలో విధులు నిర్వహించిన అనుభవం కలిగి ఉన్న నేపథ్యంలో జిల్లా భౌగోళిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉండే అవకాశం ఉంది. అన్నమయ్య జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావును ప్రభుత్వం బదిలీ చేసింది. ఈయన స్థానంలో కృష్ణా జిల్లా గ్రౌహౌండ్స్‌లో ఎస్‌పిగా విధులు నిర్వహిస్తున్న విద్యాసాగర్‌నాయుడును నియమించింది. ఈయన కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగంలో ఉత్కంఠ నెలకొంది. సుమారు రెండేళ్ల కిందటి నుంచి అన్నమయ్య జిల్లా ఎస్‌పిగా విధులు నిర్వహిస్తున్న కృష్ణారావును అంబేద్కర్ కోనసీమ జిల్లాకు బదిలీ చేసింది.

కడపకు చేరిన స్టార్టప్ బస్సు యాత్ర

బస్సు యాత్రను ప్రారంభిస్తున్న ఎస్‌బిఐ అధికారులు

ప్రజాశక్తి-కడప అర్బన్

కడప నగరంలోని ఎన్‌జిఒ కాలనీలో ఉన్న చార్టెడ్ అకౌంటెంట్ కార్యాలయంలో ఐసిఎఐ, స్టార్ట్ అప్ యాత్ర సందర్భంగా కడప ఐసిఎఐ బ్రాంచ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ కుంచి అమర్, ఎస్‌బిఐ మేనేజర్ సమంత్ బాబు మాట్లాడుతూ ఎంఎస్ఎంఇ ప్రాముఖ్యతను పలువురికి వివరించారు. ఎంఎస్ఎంఇలకి ఉపయోగపడే పలు రుణాల సమాచారాన్ని అందరికీ వివరించారు. ఎంఎస్ఎంఇ అంటే చిన్న వ్యాపారస్తులకు వ్యాపారంలో అవగాహన కల్పించడానికి స్టార్టప్ (బస్సు) యాత్ర బెంగళూరు ఐసిఎఐ హెడ్ ఆఫీస్ నుంచి ప్రారంభించారని తెలిపారు. యాత్ర కేరళ, తమిళనాడులో పర్యటించి కడప నగరానికి రావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఐ సి ఏ ఐ చైర్మన్ గార్ల చంద్రశేఖర్, కడప ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రెజరర్ కోట జనార్దన్ రావు, కడప ఐ సి ఏ ఐ మాజీ చైర్మన్ సి.ఎ.కె. ఖాజా హుస్సేన్, వైస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, సెక్రెటరీ కోట సుశాంత్, స్టూడెంట్స్ చైర్మన్ గోపాల్‌రావు, పలువురు చార్టెడ్ అకౌంటెంట్లు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

సాయి నగర్‌లో రోడ్డును పరిశీలిస్తున్న రవిశంకర్‌రెడ్డి

రోడ్డు నిర్మాణాలు విస్మరించారు :'సానపురెడ్డి'

ప్రజాశక్తి-కడప అర్బన్

కడప నగరపాలక సంస్థ డివిజన్లలో ఐదేళ్లలో రోడ్ల సంగతి మరచిపోయిందని తెలుగుదేశం పార్టీ నాయకుడు సానపురెడ్డి రవి శంకర్‌రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన 12వ డివిజన్ పర్యటనలో భాగంగా రోడ్లని పరిశీలించారు. డివిజన్లోని రోడ్లన్నీ గుంతలమయమై స్థానిక ప్రజలకు ఇబ్బందిగా ఉందన్నారు. కాలువలు సరిగా లేవని, మురుగునీరు, వర్షపు నీరు నిలచి గుంతల రోడ్లన్నీ బురదమయయ్యాయన్నారు. నగర పాలక సంస్థ ప్రగతి పథంలో ముందుకెళ్తున్నామని ఢాంకా బజాయిస్తున్నారే కానీ రోడ్ల నిర్మాణాలు విస్మరించారన్నారు. కడప ఎమ్మెల్యే మాధవి ఆదేశాల మేరకు డివిజన్ల సమస్యలపై పర్యటన చేపట్టామన్నారు. తొలుత 12వ డివిజన్లలోని శ్రీసాయి నగర్, శ్రీకృష్ణదేవరాయలు నగర్, సర్వేపల్లి రాధాకృష్ణనగర్‌లో పర్యటించామని తెలిపారు. మొదట రోడ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని నగరపాలక సంస్థను డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-బద్వేలు

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెలికితీసి వాటిని జిల్లా అధికారులు, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బసవి రమేష్ పేర్కొన్నారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమిని బలోపేతం చేస్తూ నియోజకవర్గంలో పొత్తు ధర్మాన్ని పాటిస్తూ జనసేన పార్టీని కూడా బలోపేతం చేయాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేయాలని పేర్కొన్నారు. రేషన్ సరుకులు పారదర్శకంగా పంపిణీ చేయాలని కోరారు. మండలాల్లో ఉన్న ప్రతి గవర్నమెంటు అధికారిని మీరు కలిసి సమస్యలు వెలికితీయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

వాటర్ ప్లాంట్లలో అధికారుల తనిఖీ

ప్రజాశక్తి-కలసపాడు : మండలంలోని మినరల్ వాటర్ ప్లాంట్లను ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ అల్లా ప్రకాష్, ఎంపిడిఒ కోటేశ్వరరావు, ఇఒపిఆర్‌డి మురారి పరిశీలించి నీటిని పరీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఫ్లోరైడ్ శాతం, ఎంత ఉన్నదో పరీక్ష పరికరాల ద్వారా పరీక్షించి మినరల్ వాటర్ ప్లాంట్ పెట్టిన వారికి సూచనలు ఇచ్చారు. 15 రోజులకు ఒకసారి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. చుట్టుపక్కల పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నీటిని పరీక్షించినప్పుడు నూటికి పైగా స్వచ్ఛమైన నీటి శాతం ఉండాలని తెలిపారు.

నాగు పాముకు వైద్యం

ప్రజాశక్తి-కడప అర్బన్ : నాగు పాముకు ప్రాంతీయ పశువైద్యశాల డిడి రంగస్వామి వైద్యం చేశారు. శనివారం స్థానిక ఆసుపత్రికి నాగు పాముకు దెబ్బ తగిలిందని స్నేక్ క్యాచర్ ఆసుపత్రికి తీసుకు వచ్చారు. అది గమనించిన జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ నంద్యాల రాజశేఖర్ సంబం ధిత ఎడి డాక్టర్ ఒ.ఎల్.నేతాజీ, డిడి డాక్టర్ కె.రంగస్వామి పాముకు పదునైన ఇనుప వస్తువు తగులుకుని పేగులు బయటికి వచ్చినట్లు నిర్ధారణ చేశారు. ప్రేగులు లోపలికి తోసి కుట్లు వేసి పూర్తిస్థాయి చికిత్స అందించారు. ఎడి డాక్టర్ సుబ్బరాయుడు, విఎఎస్ డాక్టర్ చాంద్‌బాషా, విఎల్ఒ శివలక్ష్మి, ఎల్ఎస్ఎ షాహిదా బేగం, సిబ్బంది రమేష్ సిబ్బంది పాముకు వైద్యం చేయడం లో సహాయం చేశారు. ఇంటర్న్‌షిప్ విద్యార్థులు, పశువుల యజ మానులు, పాముకు వైద్యం అందించడంతో అక్కడ ఉన్న పశువుల, కుక్కల, పిల్లల పెంపకదారులు ఆనందం వ్యక్తం చేశారు.

పాముకు వైద్యం చేస్తున్న డిడి

ప్రతి ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు క్యూర్ హాస్పిటల్స్‌లో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ కీళ్ళ, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ కె.పార్థసారధి తెలిపారు. శనివారం నగరంలోని నాగరాజుపేటలో ఉన్న క్యూర్ హాస్పిటల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కీళ్ల నొప్పులతో బాధపడుతున్నవారు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా తాను పరీక్షించి తగిన వైద్య సలహాలు, సూచనలు అందజేస్తానని తెలిపారు. కీళ్ల ఎముకలు, నరాలు, వెన్నెముక సంబంధిత వ్యాధులకు తగు చికిత్సలు అందిస్తామని చెప్పారు. క్యూర్ హాస్పిటల్స్‌లో భుజం, మోకాలి కీళ్ళు అరిగిన వారికి ఇంజక్షన్ ద్వారా సత్వర ఉపశమనం కల్పిస్తామన్నారు. ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వై.చంద్రమౌళి బిపి, షుగర్, జ్వరాలు తదితరాలతో బాధపడే వారిని ఉచితంగా పరీక్షించి తగు చికిత్సలు అందజేస్తారన్నారు. ఆయాసం, ఉబ్బసం, వాంతులు, విరేచనాలు, గుండెనొప్పి ఊపిరితిత్తుల ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని ఉచితంగా పరీక్షిస్తారన్నారు. ఉచిత అపాయింట్మెంట్ కొరకు 9553102102 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

జెబి ఆస్పత్రిలో మోకాలు, మక్కి రివిజన్ సర్జరీ

డాక్టర్ జహంగీర్‌బాషా

ప్రజాశక్తి-కడప అర్బన్

రాయలసీమలోనే మొట్టమొదటిసారిగా జెబి ఆసుపత్రిలో మోకాళ్ళ, మక్కి శస్త్ర చికిత్సలు రోబోటిక్ టెక్నాలజీతో విజయవంతంగా నిర్వహిస్తున్నామని ప్రముఖ మోకాళ్ల కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ జహంగీర్‌బాషా అన్నారు. శనివారం జెపి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రివిజన్ సర్జరీలపై ఇటీవలే ఎముకలు, కీళ్ల శాస్త్ర చికిత్స విభాగంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఏవో ఫౌండేషన్ స్పెయిన్ దేశంలో నిర్వహించిన సదస్సుకు ఆంధ్రప్రదేశ్ నుంచి తాను హాజరయ్యానని తెలిపారు. ప్రపంచ దేశాలలోనే అతి కొద్ది మంది డాక్టర్లను గుర్తించి ఈ సదస్సుకు ఆహ్వానించారని పేర్కొన్నారు. ఈ సదస్సులో రోబోటిక్ పద్ధతిలో రివిజన్ సర్జరీ ఎలా చేయాలో పూర్తిగా శిక్షణ ఇచ్చారని చెప్పారు. రోబో శస్త్ర చికిత్స అంటే రోబో ఇలాంటి ఆపరేషన్లు చేయదని, డాక్టర్లే ఆపరేషన్ చేస్తారని తెలిపారు. రోబో వల్ల కచ్చితత్వం గుర్తిస్తామన్నారు. రక్తం, చిప్ప తక్కువ లాస్ అవుతుందని పేర్కొన్నారు. జాన్సన్ అండ్ జాన్సన్ వారి పరికరాలను ఉపయోగిస్తున్నామని చెప్పారు. శస్త్ర చికిత్స అనంతరం యాంటీబయాటిక్ కుట్లు వేస్తామని, దీనివల్ల ఇన్ఫెక్షన్ రాదని, ఆపరేషన్ చేసుకున్న వ్యక్తి మరుసటిరోజే స్నానం కూడా చేయవచ్చని తెలిపారు. బాంబే, ఢిల్లీ మెట్రోపాలిటన్ సిటీలో నిర్వహించే అరుదైన శస్త్ర చికిత్సలు మనం చేస్తున్నామని చెప్పారు. జెబి ఆసుపత్రిలో ఐదవ జనరేషన్ రోబోను వినియోగిస్తున్నామని, ఇప్పటికే వందకు పైగా కీళ్ళ మార్పిడి చేశామన్నారు. అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో డాక్టర్ ఉబేద్, డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ జహంగీర్ బాషా

ఉత్తిదే!

ప్రజాదృష్టి

ఉచిత ఇసుక విధానం అమలు పేరుతో చేసిన హడావుడి బూమరాంగైంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం ఆగమేఘాల మీద ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసింది. కడప జిల్లాలో 13 రీచ్‌ల పరిధిలో 11 స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసింది. ఇక్కడి నుంచి లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను సరఫరా చేసేలా ఏర్పాట్లు చేసింది. కానీ ఇక్కడే తేడా కొట్టింది. ఇసుక లబ్ధిదారునికి డిఎంఎఫ్, సీనరేజీ, నిల్వల రక్షణ మొదలగు నిర్వహణా ఖర్చుల పేరుతో వివిధ స్టాక్‌పాయింట్ల నుంచి రూ.381 నుంచి రూ.580 మేరకు పలు రకాలుగా వసూలు చేస్తోంది. దీనిపై ఇటీవల నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రతిపక్ష వైసిపి ఉచిత ఇసుక విధానం అమలుపై నిలదీసింది. టిడిపి ఉచిత ఇసుక విధానంపై ఇచ్చిన హామీని ఉల్లంఘిస్తోందని వాగ్బాణాలను సంధించింది. ఉచిత ఇసుక విధానంపై ఇచ్చిన హామీ మేరకు డిఎంఎఫ్, సీనరేజీ, నిర్వహణా ఖర్చులను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేసింది. ఉచిత ఇసుక విధానం అమలు పేరుతో సుమారు ఐదు రకాల పన్నుల్ని వసూలు చేయడం అంటే ఉచిత ఇసుక సరఫరా హామీని ఉల్లంఘించడమే అవుతుందని నిలదీసింది. దీనిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి స్పం దిస్తూ ప్రస్తుతం ఉచిత ఇసుక నిల్వలను తరలించడానికి సంబం ధించిన తాత్కాలిక విధానమేనని, నదీ పరీవాహక ప్రాంతాల నుంచి ఇసుక లభ్యతను, రవాణాను సుప్రీంకోర్టు వ్యతిరేకించిన నేపథ్యంలో త్వరలో పూర్తిస్థాయి ఇసుక విధానానికి రూపకల్పన చేస్తున్నామని వివరించడం తెలిసిందే. ఉచిత ఇసుక విధానం అమలు నేపథ్యంలో లబ్ధిదారు భారీగా సమర్పించుకోవాల్సి ఆందోళన సహేతుకమేనని చెప్పవచ్చు. సుమారు ఐదు రకాల పన్నుల చెల్లింపుల అనంతరం రవాణా ఖర్చులను కలిపి లెక్కిస్తే టిప్పర్‌కు సుమారు రూ.8,500 వరకు మూల్యం చెల్లించాల్సి వస్తోందనే విశ్లేషణలు ఉన్నాయి. జిల్లా హద్దులను దాటి తరలించే అక్రమార్కులకు వరంగా మారుతోంది. దీని ప్రభావం స్థానిక లబ్ధిదారులపైనా పడే ప్రమాదం పొంచి ఉంది. ఇంతటి స్థాయిలో రుసుము చెల్లించుకోవాల్సిన నేపథ్యంలో ఉచిత ఇసుక విధానమనే పేరుపెట్టడం సహేతుకం కాదని విమర్శల వర్షం కురుస్తోంది. దీనిపై రాష్ట్రప్రభుత్వం ఆత్మరక్షణలో పడినట్లు కనిపిస్తోంది. ఉమ్మడి కడప జిల్లాలో సుమారు 40 వేల మంది భవన నిర్మాణ కార్మికుల భవితవ్యం ఇసుక, ఇటుక, సిమెంట్ లభ్యతపై ఆధార పడి ఉంది. ఇసుక ఆవశ్యకతను గమనించిన టిడిపి జాతీయ అధ్యక్షుని హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తామనే హామీ పేరుతో ఊదరగొట్టిన నేపథ్యం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి అనే జోడు గుర్రాలను సవారీ చేయడం తనకు తెలుసునని, సంపదను సృష్టించడం ద్వారా సమర్థంగా అమలు చేస్తామనే వాగ్దానాలను అమలు చేయడం రాష్ట్ర నాయకత్వ దక్షత, సమర్థతలకు పరీక్షగా మారింది. రాష్ట్రంలో అప్పు లేనిదే పూటగడవని పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో అసాధ్యమని తెలిసీ హామీలిచ్చి, వాటి అమలు ప్రశ్నార్థకంగా మారింది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ఏమి చేయాలో తెలియని వాతావరణం నెలకొంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కుష్టు వ్యాధి నిర్మూలనే ధ్యేయం

ప్రజాశక్తి - చాపాడు

కుష్టు వ్యాధి నిర్మూలనే ధ్యేయమని మండల ఆరోగ్య విస్తరణ అధికారి ఎం.రాఘవయ్య, లెప్రసీ నోడల్ పర్సన్ బాబురెడ్డి తెలిపారు. మండలంలోని ఖాదర్‌పల్లె సచివాలయం పరిధిలో నాగులపల్లె గ్రామంలో డిసబిలిటీ ప్రివెన్షన్ మెడికల్ రిహాబిలిటేషన్ క్యాంపులో కుష్టు వ్యాధిగ్రస్తునికి సూచనలు, సలహాలు ఇచ్చి అవగాహన కల్పించారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం జులై నెల 18 నుంచి ఆగష్టు రెండవ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు కలిసి ఇంటింటికి వెళ్లి కుష్టు వ్యాధిపై సర్వే చేస్తారని, చాపాడు మండలాన్ని కుష్టు వ్యాధి రహిత మండలంగా ఉండేలా ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎఎన్ఎం ఆరోగ్య మేరీ, ఆశా కార్యకర్త గౌతమి, ప్రజలు పాల్గొన్నారు.

22న గండి క్షేత్రంలో బహిరంగ వేలం

ప్రజాశక్తి - చక్రాయపేట

రాయలసీమలో పేరు ప్రఖ్యాతి చెందిన గండి క్షేత్రంలో పూలు విక్రయించుకొనుటకు, టోల్‌గేట్ వసూలు చేసుకొనుటకు ఈనెల 22న సోమవారం బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు దేవస్థాన సహాయ కమిషనర్ జె.వెంకటసుబ్బయ్య, దేవస్థాన చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 2025వ సంవత్సరం జులై నెల 31వ వరకు దేవస్థాన ఆవరణలో పూలు అమ్ముకొనుటకు, దేవస్థాన ఆవరణలో వాహనాలకు టోల్‌గేట్ వసూలు చేసుకొనుటకు రూ.5 లక్షలు చొప్పున డిపాజిట్ చెల్లిస్తే వేలంపాటలో పాల్గొనడానికి అర్హులన్నారు. వేలంపాట కన్నా ముందుగా టెండర్ బాక్స్ ఓపెన్ చేసి అందులో వచ్చిన టెండర్లలో హెచ్చు మొత్తం నుంచి బహిరంగ వేలం వేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చెండుమల్లె పూలు, తురక చామంతి పూలు, గన్నేరు పూలు అమ్మకూడదన్నారు. ఈ వేలంపాటలో హిందూ మతస్తులు మాత్రమే పాల్గొనాలని తెలిపారు. టోల్‌గేట్ దేవస్థాన అధికారులు నిర్ణయించిన రేటు ప్రకారం వసూలు చేసుకోవాలన్నారు. ఆసక్తిగల వారు ఈ వేలం పాటలో పాల్గొని దేవస్థాన అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు.

వంతెన వద్ద ప్రమాదపుటంచుల్లో ట్రాన్స్‌ఫార్మర్

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణంలోని గరండాల వంతెన వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. పులివెందుల పట్టణ సుందరీకరణలో భాగంగా గరండాల్ రివర్‌ను కూడా సుందరీకరణ చర్యలు గత ప్రభుత్వం చేపట్టింది. అయితే ఆ పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో గుత్తేదారులు పనులను ఆపేశారు. పనులు చేయాలని పక్కన ఉన్న గోడను తొలగించారు. దీంతో అక్కడున్న ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతింటోంది. వర్షాకాలంలో ఎర్రగుడిపల్లెలోని వర్షపు నీరు అంతా అక్కడికి చేరి కోతకు గురవుతోంది. దీనివల్ల ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కడ కింద పడుతుందోనని ఆ ప్రాంతవాసులు భయాందోళనలో ఉన్నారు. నిత్యం ఈ ప్రాంతం ఎంతో రద్దీగా ఉంటుందని ప్రజలు ఉన్న సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ కిందపడితే చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం 5.40 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీసూర్య కళా నిలయం వారి చిన్నారులచే క్లాసికల్, జానపద, వెస్టర్న్ మొదలగు నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇయా కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

క్రైం కార్నర్

బస్సును ఢీకొని బైక్ దగ్ధం.. ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని తొండూరు మండలం ఇనగలూరు వద్ద పులివెందుల - ముద్దనూరు రహదారిపై శనివారం ఆర్టీసీ బస్సును ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. తొండూరు మండలం టి.తుమ్మలపల్లె గ్రామానికి చెందిన బండి బాబుల్‌రెడ్డి శనివారం స్వగ్రామానికి నుంచి తొండూరు వైపుగా వెళుతున్న క్రమంలో ఇనగలూరు బ్రిడ్జి వద్దకు రాగానే ముద్దనూరు వైపు నుంచి పులివెందుల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న బస్సును గమనించక బైక్ బస్సును ఢీకొంది. ఈ ప్రమాదంతో బాబుల్‌రెడ్డి తీవ్రంగా గాయపడగా.. బైక్ మంటల్లో కాలిపోయింది. సమాచారాన్ని స్థానికులు 108కు ఇవ్వగా, వారు గాయపడిన బాబుల్‌రెడ్డిని పులివెందుల ఏరియా ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తొండూరు ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

కాలిపోతున్న మోటార్ సైకిల్

పేదల భూములపై బకాసురుల కన్ను

కబ్జాదారులు చదును చేసిన చీటిపాయ భూములు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండలంలోని సోమిరెడ్డిపల్లె పంచాయతీలోని చీటిపాయ రెవెన్యూ పొలంలో భూ బకాసురుల కన్ను పడి పేదల భూములు ఆక్రమణకు జరుగుతున్నాయి. గత ఏడేళ్ల నుంచి పేదలు భూమిని కాపాడుకుంటూ వస్తున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమిరెడ్డిపల్లె, గొల్లపల్లె గ్రామాల ఎస్సీలు, బీసీలు, ఓసిలలోని పేదలు భూపోరాటం నిర్వహించి భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఏడాదిపాటు ఎండ, వాననక రాత్రింబవళ్లు కష్టపడి అడవిలా ఉన్న భూమిని శుభ్రం చేసుకున్నారు. ఎన్నో ఆటుపోట్లను అవమానాలను ఎదుర్కొన్నారు. కేసులు పెట్టించుకున్నారు. భూమి మీదనే ఉండి, లక్షల రూపాయలు ఖర్చు చేసి దానిని చదును చేసుకున్నారు. సేద్యం చేసి, ఉలవలు, ఆముదాలు పండించి మామిడి చెట్లు నాటి భూమిని రక్షించుకున్నారు. ఎనిమిదేళ్లుగా తమ ఆధీనంలోనే ఉంచుకున్న భూమిని నేడు టిడిపి అధికారంలోకి రాగానే కొంతమంది పక్క ఊరి తెలుగుదేశం పార్టీ నాయకులు తమ అనుచరులతో భూమిని యంత్రాలతో చదును చేసి, స్వాధీనం చేసుకునేలా ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీనివల్ల నిజమైనపేదలకు అన్యాయం జరుగుతుందని ఆరోపణలున్నాయి. సుధాకర్ యాదవ్ మండల సర్వసభ్య సమావేశంలో చెప్పినట్లుగా పేదలందరికీ భూములు దక్కేలా చూడాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరుతున్నారు. భూమిమీద పోరాటం నిర్వహించిన పేదలకు భూమి దక్కాలన్నారు. అలాగే అసైన్‌మెంట్ లబ్ధిదారులకు భూములు పంచి మిగిలిన భూములను సోమిరెడ్డిపల్లె, గొల్లపల్లె, మదిరెడ్డిపల్లె, రవీంద్ర నగర్ గ్రామాల ఎస్సీ, బీసీలకు ఓసీలలోని పేదలకు పంపిణీ చేయాలని వారు సూచిస్తున్నారు. ఇప్పటికే చీటిపాయలో భూకబ్జాదారుల చేతుల్లోని భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. అర్హులైన పేదలకు అందేలా చూడాలని నాయకులు, ఆయా గ్రామస్తులు కోరుతున్నారు. భూమిలేని పేదలకు పంచి మాటల ఎమ్మెల్యే కాదు.. చేతల ఎమ్మెల్యే అని నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న పేదలు (ఫైల్‌ఫొటో)

'రాజ్యాంగ హత్యాదినంగా ప్రకటించడం శోచనీయం'

ప్రజాశక్తి - వేంపల్లె

భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని విధించిన జూన్ 25ను రాజ్యాంగ హత్య దినంగా మోడీ ప్రభుత్వం గెజిట్‌లో ప్రకటించడం శోచనీయమని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ వైఖరి దెయ్యాలు వేదాలు వల్లించినట్లు, దొంగే దొంగ అని కావుకేకలు పెట్టినట్లుందన్నారు. బయట నుండి గానీ, అంతర్గత, దేశ భద్రత, సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వానికి ప్రమాదం పొంచి ఉన్నప్పుడు దేశంలో ఎమర్జెన్సీని విధించవచ్చని రాజ్యాంగంలో ఆర్టికల్ 352లో స్పష్టంగా ఉందన్నారు. ఈ ఆర్టికల్ ప్రకారం 1962లో చైనా దురాక్రమణ సంద ర్భంగా దేశంలో ఎమర్జెన్సీని విధించారని తెలిపారు. పరిస్థితులు చక్కబడిన తర్వాత ఎమర్జెన్సీ ఎత్తేశారని వివరించారు. 1971లో పాకిస్తాన్‌తో యుద్ధం కారణంగా మళ్లీ దేశంలో ఆర్టికల్ 352 ప్రకారం ఎమర్జెన్సీని విధించారన్నారు. రెండు సందర్భాల్లో బయట నుండి దేశ భద్రతకు ప్రమాదం పొంచి ఉన్న కారణంగా ఎమర్జెన్సీని విధించినట్లు తులసిరెడ్డి వివరించారు. రాజకీయ, సామాజిక అశాంతి, ఆర్థిక సవాళ్లు, అంతర్గత అలజడి కారణంగా 1975 జూన్ 25న నాటి రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీ అహమ్మద్ ఆర్టికల్ 352 ప్రకారం ఎమర్జెన్సీని విధించినట్లు పేర్కొన్నారు. 1975 జులై 4న సుప్రీంకోర్టు ఎమర్జెన్సీని సమర్థించిందని తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయి జనతా పార్టీ గెలిచిందని చెప్పారు. ఇందిరమ్మ తన ఓటమిని హుందాతనంగా అంగీకరించి మళ్లీ 1977లో మార్చి 21న ఎమర్జెన్సీ ఎత్తి వేసి ప్రజాస్వా మ్యబద్ధంగా అధికార మార్పిడి చేసిందన్నారు. మోడీ పాలనలో జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రతి రోజూ రాజ్యాంగ హత్యగా భావించాలని చెప్పారు. జూన్ 25ను రాజ్యాంగ హత్యదినంగా ప్రకటించడం ద్వారా బిజెపి ప్రభుత్వం సెల్ఫ్‌గోల్ కొట్టుకొంటున్నట్లు తులసిరెడ్డి ఎద్దేవా చేశారు.

ఎన్.తులసిరెడ్డి

దీర్ఘకాలిక డ్రెయినేజీ సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని చిన్న వరదయ్యపల్లి గ్రామంలో కొన్నేళ్లుగా నెలకొని ఉన్న డ్రెయినేజీ సమస్యకు అధికారులు పరిష్కారం చూపారు. డ్రెయినేజీ సమస్యతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే పోలీసుల సహకారంతో వెంటనే సమస్యను పరిష్క రించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో అధికారులు గ్రామంలో పర్యటించి సిమెంట్ రోడ్డుపై నిలుస్తున్న డ్రెయినేజీ నీటిని ప్రవహించేలా కాలువ ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, సిహెచ్‌ఓ మహదేవయ్య, పిఆర్ ఎఇ మధు, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

మురుగు నీరు ప్రవహించేలా ఏర్పాటు చేస్తున్న కాలువ

శెట్టివారిపల్లెకు విద్యుత్ కాంతులు

ప్రజాశక్తి - మైదుకూరు

మండల పరిధిలోని శెట్టివారి పల్లెలో శనివారం టిడిపి నాయకులు పొలిమేర శివశంకరరెడ్డి, రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఆదేశాలతో మైదుకూరు పురపాలికలోని శెట్టివారిపల్లెలో వీధి దీపాలు ఏర్పాటు కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

వీధిదీపాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

ఫౌండేషన్ సహకారం మరువలేనిది

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సహకారం మరువలేనిదని రక్త గ్రహీతలు తెలిపారు. శనివారం స్థానిక క్యాంబెల్ హాస్పిటల్‌లో మే ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళకు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ క్యాంబెల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కె.గురుదేవి అనే మహిళకు రక్తం తక్కువగా ఉండడంతో ఓ-నెగెటివ్ రక్తం అత్యవసరం కాగా.. బాధితులు తమ ఫౌండేషన్‌ను ఆశ్రయించారన్నారు. వెంటనే తమ ఫౌండేషన్ సభ్యుడు అంజన్ కుమార్‌చే రక్తదానం చేయించామన్నారు. ఈ సందర్భంగా గురుదేవి బంధువులు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రక్త దాత కె.అంజన్‌కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 91822 44150, 79972 65096నెంబర్లను సంప్రదించాలని చైర్మన్ కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, సాయికిరణ్, వెంకటేష్, సందీప్, పాములేటి పాల్గొన్నారు.

రక్తదానం చేయిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

సుత్తితో యువకుడిపై దాడి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండలంలోని నరస న్నపల్లి గ్రామానికి చెందిన రాజా మఠంలోని మధు అనే దిమ్మెల ఫ్యాక్టరీలోకి పనులకు వెళ్లే వాడు. ఏడాది నుంచి కూలి ఇవ్వక పోవడంతో శనివారం రాజా డబ్బులు అడిగేందుకు గురు మోహన్ అనే వ్యక్తిని పిలుచుకుని బైక్‌పై దిమ్మెల ఫ్యాక్టరీ యజమాని ఇంటికెళ్లారు. అక్కడ మాటమాట పెరగడంతో మధు అన్న కుమా రుడు తనీష్ గొడవకు దిగి సుత్తితో గురు మోహన్‌ను కొట్టాడు. గురు మోహన్ చెవి వద్ద బలమైన గాయమైంది. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో సరిపడ చికిత్సలేదని చెప్పడంతో.. కడప రిమ్స్‌కు వెళ్లారు. తనీష్ అనే వ్యక్తి గతంలో కూడా చాలా గొడవలకు పాల్పడినట్లు స్థాని కులు తెలిపారు. ఉద్దేశపూర్వకంగానే తమ ఇంటి పైకి గొడవకు వచ్చారని తనీష్ కుటుంబ సభ్యులు తెలిపారు.

సౌత్‌జోన్ హాకీ క్రీడా పోటీల్లో ఆంధ్ర జట్టు జోరు

హాకీ ఆడుతున్న క్రీడాకారులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందులలో జరుగుతున్న జూనియర్ బాలురు, బాలికల సౌత్‌జోన్ నేషనల్ హాకీ ఛాంపియన్‌షిప్-2024 విభాగంలో శనివారం ఆంధ్రప్రదేశ్, కేరళ జట్లు పోటీపడిగా ఆడాయి. ఆంధ్రప్రదేశ్ బాలికల హాకీ జట్టు, కేరళ బాలికల జట్టుపై 11 స్కోర్‌తో ఘన విజయాన్ని సాధించింది. రెండో మ్యాచ్ బాలుర మ్యాచ్ కర్ణాటక, తెలంగాణ జట్లు తలపడ్డాయి. ఆంధ్రప్రదేశ్, కేరళ మధ్య జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో విజయం సాధించిన బెస్ట్ ప్లేయర్‌గా శ్రీవిద్యను ఎంపిక చేసి కడప జిల్లా ఉమెన్ హాకీ మాజీ సెక్రటరీ, నేషనల్ హాకీ ఎంపైర్ బి.సుధాకర్, జిల్లా సెక్రటరీ శేఖర్ చేతులమీదుగా మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పులివెందులలో హాకీ అంటే ఎంతో అభిమానం ఉందని అన్నారు. నేషనల్ లెవెల్‌లో శనివారం ఆంధ్ర జట్టు దూసుకుపోవుతుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ హాకీ క్రీడను ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతో ఉందన్నారు.

బెస్ట్ ప్లేయర్ శ్రీవిద్యకు మెమొంటో అందిస్తున్న సుధాకర్

ప్రజల నుంచి వినతుల స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మాధవి

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని ద్వారకానగర్‌లో ఎమ్మెల్యే మాధవి, టిడిపి జిల్లా అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి నివాసంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజా సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మాధవి తెలిపారు.

అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

పాతచోటుకే మైదుకూరు సంత

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు సంతను ఈనెల 20నుంచి పాత చోటు నంద్యాల రోడ్డులోనే నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం బద్వేలు రోడ్డులోని గగ్గి తిప్ప దగ్గర సంతను నిర్వహిస్తున్నారు. పాత చోటులోనే మార్కెట్ యార్డ్‌లోనే సంత మరుస్తున్నట్లు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కౌన్సిలర్లు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. ఆ మేరకు ఈనెల 20వ తేదీ శనివారం నుంచి నంద్యాల రోడ్డులో పశువుల సంత జరుగుతుందని.. రైతులు, వ్యాపారులు గమనించాలని అధికారులు తెలిపారు. ఆ మేరకు అధికారులు కొత్తగా ఏర్పాటు చేసిన స్థలంలో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. పశువుల సంత మార్పు పట్ల మైదుకూరు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ గతేడాది ఆరు బ్రాంచ్‌లతో ప్రారంభమైంది. అందులో మొదటి బ్యాచ్‌కు చెందిన కంప్యూటర్ ఇంజనీరింగ్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బ్రాంచ్‌కి చెందిన పి.అనంతసేన టెక్నికల్ బోర్డ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన పరీక్షల్లో (1054/1100) 96శాతం మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాడు. ఈ సందర్భంగా విద్యార్థి అనంతసేన మాట్లాడుతూ మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పి.గురుమూర్తిరెడ్డి సహాయ సహకారాలు, బోధనా సిబ్బంది అందించిన నాణ్యమైన విద్యవల్లే తాను 96 శాతం మార్కులు సాధిం చగలిగానని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ పి.గురుమూర్తిరెడ్డి మాట్లాడుతూ కళాశాల ప్రారంభించిన మొదటి బ్యాచ్‌లోనే కంప్యూటర్ ఇంజనీరింగ్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బ్రాంచ్ విద్యార్థి ప్రతిభ చూపడం ఆనందంగా ఉందన్నారు. వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చిన విద్యార్థి ఇంతటి విజయం సాధించినందుకు గర్వకారణమని తెలిపారు. విద్యార్థి అనంతసేనను, మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ బోధనా, బోధనేతర సిబ్బందిని అభినం దించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో చేరితే డిప్లమా పూర్తయిన విద్యార్థులకు ఉద్యోగ కల్పనకు తోడ్పడుతామని, బీటెక్‌లో చేరుటకు ఈసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత కోచింగ్ కూడా ఇస్తామని ప్రిన్సిపల్ తెలిపారు.

విద్యార్థి అనంతసేన

కౌలు రైతులు పంట హక్కు పత్రాలు పొందాలి

- మండల వ్యవసాయాధికారి వెంకటకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - ముద్దనూరు

కౌలుకు పంటలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా పంట హక్కు పత్రాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఆ మేరకు శనివారం ఎఒ మాట్లాడుతూ సొంత భూమి లేకుండా పంటలు సాగు చేసే ప్రతి రైతు కౌలు కార్డు తీసుకోవాలన్నారు. కౌలు కార్డుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి రైతులకు వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులను సంప్రదించి పంట సాగు ధ్రువీకరణ హక్కు పత్రాలు (సిసిఆర్‌సి), (కౌలు హక్కు పత్రాలు) పొందాలన్నారు. భూ యజమాని పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం, ఫొటో ఆయా గ్రామాల విఆర్‌ఒకు అందజేయాలన్నారు. కౌలు రైతులను గుర్తించి కౌలు కార్డులు ఇప్పించే దిశగా కృషి చేస్తామన్నారు. కౌలు కార్డులు పొంది వ్యవసాయ శాఖ అమలు చేసే ప్రతి పథకాన్ని లబ్ధి పొందాలని సూచించారు. కౌలు కార్డు పొందిన రైతుకు 11 నెలల వరకు కాల పరిమితి ఉంటుందన్నారు. కాల పరిమితి సమయంలో కౌలుకు తీసుకుని పంట సాగు చేసే సమయంలో ఏవైనా ప్రకృతి విపత్తులు సంభవిస్తే నేరుగా ఆర్థికసాయం, సబ్సిడీ పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎఒ కోరారు.

అల్లనేరేడు పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

అల్ల నేరేడు పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. మనకు ప్రకృతి అనేక పండ్లను కాలానుగుణంగా అందిస్తూ ఉంటుంది. వాటిలో అల్ల నేరేడు పండ్లు ఒక రకం. మే నెలలో ప్రారంభమై జూన్, జూలై వరకు లభిస్తాయి. వీటిని తినడం వల్ల వాతావరణ మార్పుల కారణంగా వచ్చే ఇన్ఫెక్షన్‌ల బారిన పడకుండా మన ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చు. ఇవి చూడడానికి చిన్న ఉసిరి కాయల మాదిరి ఉంటాయి. ఈ చెట్లు ఎక్కువగా అటవీ ప్రాంతాల్లో పెరుగు తాయి. అటవీ ప్రాంతాల్లో నివసించే వారు వీటిని అడవుల నుండి సేకరించి పట్టణాలకు తెచ్చి అమ్ముతూ ఉంటారు. ఎక్కువగా అడవులల్లో తిరిగే వారు ఈ కాయలను నోట్లో వేసుకుని చప్పరిస్తూ నీటిని మింగుతూ ఉంటారు. ఇలా చేయడం వల్ల దాహం వేయకుండా ఉండడంతోపాటు శక్తిని కోల్పోరు. ఈ కాయలను చప్పరిస్తూ నడవడం వల్ల ఎంత దూరం నడిచినప్పటికీ కాళ్ల నొప్పులు రావు. అల్ల నేరేడు చెట్టు దగ్గర చక్కటి సువాసన ఉంటుంది. ఈ చెట్టు గాలిని పీలిస్తే మనసుకు ఎంతో హాయినిస్తుంది. ఈ చెట్టు గాలి పీల్చడం వల్ల మనం అనేక అనారోగ్య సమస్యలను కూడా దూరం చేసుకోవచ్చు. అల్లనేరేడు కాయలు వగరుగా ఉంటాయి. వీటిలో మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఈ పండ్లు తినడం వల్ల మనం చక్కటి ఆరోగ్యాన్ని పొందవచ్చు. శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఈ కాయలను మజ్జిగలో ఊర వేసుకుని మరి కొంతమంది తింటూ ఉంటారు. నిమ్మకాయ పచ్చడిలో వేసుకుని తింటూ ఉంటారు. ఇలా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి ఇన్ఫెక్షన్‌ల బారిన పడకుండా ఉండవచ్చు. అల్ల నేరేడు పండ్లను తీసుకోవడం వల్ల శరీరంలో విష పదార్థాలు, వ్యర్థాలు తొలగిపోతాయి. రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. శరీరంలో రక్తప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుంది. అల్లనేరేడు తినడం వల్ల నాడీ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. మెదడు చురుకుగా పని చేస్తుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మూత్ర పిండాల సమస్యలు తగ్గుతాయి. లైంగిక సామర్థ్యం పెరుగుతుంది. లైంగిక సమస్యలతో బాధపడే వారు ఈ అల్ల నేరేడు పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వీటిని పిల్లల నుంచి పెద్దల వరకు ఎవరైనా తినవచ్చు. ఇలా అల్లనేరేడు పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఇవి లభించే కాలంలో వీటిని వీలైనంత ఎక్కువగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE
O.S.NO. 122 /2023

Reddannagari Samba Siva Reddy alias Yeturu Samba Siva Reddy S/o Gangi Reddy aged about 74 years, Retired Employee, R/at D.No.41/97-10-3-1, Bharathibar Street, Sankarapuram, Kadapa ...**Plaintiff**

Versus

K.Ramana @ Venkata Ramana, Hindu, aged about 60 years, Retired Employee, residing at D.No.20/46, Akula Veedhi, Kadapa Town ...**Defendant**

NOTICE TO DEFENDANT

Whereas the above petitioner filed the above suit for the suit for recovery of the suit amounts due under the two promissory notes and the said suit stands posted to 16/07/2024 at 10.30AM for Defendant's appearance. If the Defendant fails to appear the matter will be decided ex-parte.

K. KRISHNA MURTHY, B.A., B.L.,
Advocate for the Petitioner, Kadapa